బలగం TV

BALAGAM


నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ మంగళవారం 10 డిసెంబర్ 2024 | www.balagamtv.com | పేజీలు 4


తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా గుర్తిస్తూ ప్రభుత్వం తెలుగులో జీవో నెంబర్ 1946 జారీ చేసింది. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదంతో సీఎస్ శాంతికుమారి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతియేటా డిసెంబర్ 9న రాష్ట్ర, జిల్లా మండల ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరపాలని ప్రభుత్వం పేర్కొన్నది. "బహుజనుల పోరాట పటిమ, సాంస్కృతిక, సాంప్రదాయ, వ్యవసాయ పద్ధతులు, శ్రమించే జీవనశైలి, భావితరాలకు స్ఫూర్తి కలిగించే చిహ్నంగా 'తెలరాణ తల్లి' ఉండాలని ప్రభుత్వం విగ్రహాన్ని రూపొందించింది" అని ఉత్తర్వులో పేర్కొన్నారు. "సాంప్రదాయ స్త్రీమూర్తిగా, ప్రశాంత వదనంతో, బంగారు అంచు కలిగిన ఆకుపచ్చని చీరలో, కట్టుబొట్టుతో, మెడకు కంటె, గుండు పూసల హారం, చేతికి గాజులు, కాళ్లకు కడియాలు, మెట్టెలు, చెవులకు బుట్టకమ్మలు, ముక్కుపుడకతో మధ్య వయస్సు స్త్రీమూర్తిలా, కుడిచేతితో అభయాన్నిస్తూ, ఎడమచేతిలో వరి, జొన్న, సజ్జ, మొక్కజొన్న పంటలతో తెలంగాణ తల్లిని రూపొందించాం" అని ప్రభుత్వం పేర్కొన్నది. "మన జాతి అస్తిత్వ, ఆత్మగౌరవ ప్రతీక తెలంగాణ తల్లి. చిత్రాన్ని, రూపాన్ని వక్రీకరించడం గానీ, వేరేవిధంగా చూపించడం గానీ నిషేధించడం. బహిరంగ ప్రదేశాల్లో గానీ, ఇతర ప్రదేశాల్లో గానీ, ఆన్ లైన్‌లోగానీ, సామాజిక మాధ్యమాల్లో గాని, మాటలు లేక చేతలతో అగౌరవపరచడం, ధ్వంసం చేయడం, కాల్చడం, అవహేళన చేయడం, అవమానించడం లేదా కించపరచడం నేరంగా పరిగణిస్తాంని ఉత్తర్వులో వివరించారు. తెలంగాణ తల్లిని అధికారికంగా గుర్తిస్తూ తెలుగులో జీవో ఇవ్వడం గమనార్హం.

# శక్తి స్వరూపిణి తెలంగాణ తల్లి



- ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం
- చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలి
- ఆ పీఠం చరిత్రకు దర్పణం , రంగులకూ ప్రత్యేకత
- చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని
- తెలంగాణను ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ
- శాసనసభలో సీఎం ఎ.రేవంత్‌రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం ఆవరణలో ప్రతిష్టాపన చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటన చేశారు. "చరిత్ర ఉన్నంతవరకు తెలంగాణ ప్రజల గుండెల్లో మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే అంశాన్ని ఈ రోజు మీ అనుమతితో నేను పవిత్ర శాసనసభలో ప్రస్తావిస్తున్నానని.. పేర్కొంటూ.. "నా తెలంగాణ కోటి రతనాల వీణ నా తెలంగాణ తల్లి కంజాత వల్లి.. అన్న మహాకవి దాశరథి మాటలు నిత్య సత్యాలు తెలంగాణ జాతికి నిరంతర స్ఫూర్తి వ్యాఖ్యలు. ఈ భూ ప్రపంచంలోని ఏ జాతికైనా గుర్తింపు గౌరవం ఆ జాతి అస్తిత్వమే. అస్తిత్వానికి మూలం సంస్కృతి. ఆ సంస్కృతికి ప్రతిరూపమే తల్లి.

స్వరాష్ట్ర సుదీర్ఘ పోరాట ప్రస్థానంలో సకల జనులను, సబ్బండ వర్గాలను ఐక్యం చేసి నడిపించిన శక్తి స్వరూపిణి తెలంగాణ తల్లి. నాలుగు కోట్ల ప్రజల ఆలోచనను, ఆచరణను కార్యాచరణలన్నింటినీ ఒక చోటకు చేర్చి తెలంగాణ జాతి భావనకు జీవం పోసిన మాతృమూర్తి తెలంగాణ తల్లి. మనల్ని నిరంతరం చైతన్య పరిచే లక్ష్యసాధన వైపు నడిపించిన గొప్ప స్ఫూర్తి తెలంగాణ తల్లి. అలాంటి తెలంగాణ తల్లి స్వరూపంపై పలు రూపాలు ఇప్పటికే జనబాహుళ్యంలో ఉన్నాయి. వాటిలో దేనికి ఇప్పటివరకు అధికారిక గుర్తింపు లేదు. అధికారికంగా మనం గౌరవించుకోలేదు. తెలంగాణ నేల స్వేచ్ఛ కోసం పిడికిళ్ల బిగించిన ఉత్తేజపు జ్వాల సకల జనులు ఒక్కటై గర్జించిన ఉద్వేగపు మాల.. అటువంటి అనేక ప్రజా పోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునే లక్ష్యంతో నేడు ప్రజా ప్రభుత్వం తెలంగాణ తల్లిని రూపకల్పన చేసి రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరణ చేసే ఉత్సవానికి శ్రీకారం చుట్టింది.

తెలంగాణ తల్లి అంటే ఒక భావన మాత్రమే కాదు. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ఆ భావోద్వేగానికి నిండైన రూపం మన తెలంగాణ తల్లి. ప్రజల మనోఫలకాలపై నిలిచిన తెలంగాణ తల్లి రూపాన్ని నేడు సచివాలయం సాక్షిగా ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధమైందని ఈ పవిత్ర శాసనసభ సాక్షిగా అందరికీ తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. తెలంగాణ తల్లి రూపకల్పనలో మన సంప్రదాయాలు, సంస్కృతులు చారిత్రక నేపథ్యాలను పరిగణలోకి తీసుకొని ఒక నిండైన రూపాన్ని తీర్చిదిద్దడం జరిగింది. మన సంస్కృతికి అద్దం పడుతూ ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో మెడకు కంటె.. గుండు పూసల ఆహారంతో, చెవులకు బుట్ట కమ్మలతో, ముక్కు పుడకతో, బంగారు అంచు కలిగిన ఆకుపచ్చ చీరలో, చేతికి గాజులు, కాళ్లకు కడియాలు మెట్టెలతో, చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మ పోరాట స్ఫూర్తితో ఎంతో హుందాతో కూడిన ఆహార్యంతో మన తెలంగాణ తల్లి రూపొందించబడినది. కుడి చేతితో జాతికి అభయాన్నిస్తూ ఎడమ చేతిలో తెలంగాణ మాగాణంలో పండే సంప్రదాయ పంటలైన వరి జొన్నలు, సజ్జలు, మొక్కజొన్న పంటలతో మన సంస్కృతి, సంప్రదాయానికి నిలువెత్తు రూపంగా తీర్చిదిద్దడం జరిగింది.

తెలంగాణ తల్లి నిలుచున్న పీఠం మన చరిత్రకు దర్పణంగా రూపొందించాం. తెలంగాణ చిరునామానే ఉద్యమాలు పోరాటాలు, అమరుల ఆత్మ బలిదానాలు, దానికి సంకేతంగా పీఠంలో బిగించిన పిడికిళ్లను పొందుపరచడం జరిగింది. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే సమున్నతంగా నిలబెట్టాలన్న లక్ష్యాన్ని గుర్తు చేస్తూ చేతులన్నీ కలిపి పీఠాన్ని మోస్తున్న తీరు తెలంగాణ పునర్నిర్మాణ రీతిని తెలియజేస్తున్నాయి. తెలంగాణ తల్లి రూపకల్పనలో ఉపయోగించిన వర్ణాలకు కూడా ప్రత్యేకత ఉంది. గొప్ప తాత్వికత ఉంది. పీఠంలో, నీలి వర్ణం గోదావరి, కృష్ణమ్మలు తల్లీ నిన్ను తడపంగా... అన్న అందెశ్రీ గీతంలోని తెలంగాణ జలదృశ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. అలాగే ఆకుపచ్చ వర్ణం పచ్చని మా నేలలో పసిడి సిరులు పండంగా.. అన్న తెలంగాణ సస్యశ్యామల వ్యవసాయ కీర్తికి సంకేతంగా కనిపిస్తుంది. ఎరుపు వర్ణం మార్పుకు ప్రగతికి చైతన్యానికి ప్రతీక. బంగారు వర్ణం శుభానికి ఐశ్వర్యానికి సమృద్ధికి నిదర్శనంగా నిలబడుతుంది" అని ముఖ్యమంత్రి గారు వివరించారు.

"నాలుగు కోట్ల ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాళ్ళ ఆలోచన ఏందో ఆ ఆలోచనలకు ప్రతిరూపమే ఈనాటి ప్రజా ప్రభుత్వం అందుకే ఈరోజు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే సచివాలయం. సచివాలయం పరిపాలనకు గుండెకాయ. ఆ గుండెకాయ గుండెల్లోనే తెలంగాణ తల్లిని ఉంచాలి, ప్రతిష్ఠించాలి అని ప్రభుత్వం భావించింది" అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, కోట్లాది ప్రజల ఆంకాంక్షలను సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మన దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు సోనియా అని కితాబునిచ్చారు. సోనియా 78వ జన్మదినం సందర్భంగా ఆమెకు తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినమని... 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ప్రకటన వచ్చిందని ఆయన చెప్పారు. నా తెలంగాణ... కోటి రతనాల వీణ అన్న దాశరథి మాటలు సత్యమని అన్నారు. ఏ జాతికైనా ఆ జాతి అస్తిత్వమే గుర్తింపు అని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ పోరాటంలో సకల జనులను ఏకం చేసింది తెలంగాణ తల్లి అని రేవంత్ అన్నారు. ప్రజలను నిరంతరం చైతన్యపరిచి, లక్ష్యసాధన వైపు నడిపిన తల్లి తెలంగాణ తల్లి అని చెప్పారు. తెలంగాణ తల్లికి గుర్తింపు లేదని... ప్రజాపోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదని... 4 కోట్ల ప్రజల భావోద్వేగం అని రేవంత్ అన్నారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి, చారిత్రక నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని విగ్రహానికి రూపకల్పన చేశామని తెలిపారు. చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని చెప్పారు.

ప్రశాంత వదనంతో, సంప్రదాయ కట్టుబొట్టుతో విగ్రహాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. గుండుపూసలు, ముక్కుపుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో విగ్రహాన్ని తయారు చేశామని చెప్పారు. వరి, జొన్న, సజ్జలు,

మిగితా 2వ పేజీలో



# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

- విగ్రహాన్ని భవిష్యత్‌లో మార్పులు చేస్తే చట్టపరంగా చర్యలు
- సోనియాగాంధీ వల్లే రాష్ట్ర ఏర్పాటు
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన 20 అడుగుల తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. గుండు పూసలు, ముక్కు పుడక, ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సారలమ్మ పోరాట స్ఫూర్తి, హుందాతో కనిపించేలా విగ్రహాన్ని రూపొందించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు లక్ష మంది మహిళలు హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ, అలాగే తెలంగాణ తల్లి విగ్రహం రూపకర్త గంగాధర్‌ను, శిల్పి రమణారెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు.

ఏ ప్రాంతానికైనా ఒక గుర్తింపు, అస్తిత్వం తల్లి. సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతిరూపం తల్లి. ప్రజలు దశాబ్దాల పాటు పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించుకోవడం ప్రజలందరికీ గర్వకారణమైన సందర్భమని అన్నారు. తెలంగాణకు గుండెకాయలాంటి సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఒక అద్భుతమైన కార్యక్రమంగా, చరిత్ర పుటలలో శాశ్వతంగా నిలిచిపోయే ఘట్టమని అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, గారు, మంత్రివర్గ సహచరులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆనాటి పాలకులు తెలంగాణ తల్లి రూపం ఇలా ఉండాలని గానీ, ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా చేయాలని గానీ ఏ రోజూ ఆలోచన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాకారమైన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు జరుగుతాయని ఆశించాం. మన సంస్కృతి పునరుజ్జీవింపబడుతుంది. మన తల్లిని గౌరవించుకుంటామని ఆశించాం. ఉద్యమం ఉవ్వెత్తున లేచినప్పుడు యువకులు తాము నడిపే వాహనంపై టీజీ అని రాసుకోవడమే కాకుండా గుండెలపై పచ్చబొట్లు పొడిపించుకున్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన ఆకాంక్షలు నెరవేరలేదు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా టీజీ అని మార్చాం.

తెలంగాణ ఉద్యమ కారులకు స్ఫూర్తినిచ్చి నిలబడ్డ అందెశ్రీ గారి గేయం రాష్ట్ర గీతంగా మార్చుకుంటామని ఉమ్మడి రాష్ట్రంలో, సమైక్య పాలనలో ఎన్నోసార్లు చెప్పుకున్నా, రాష్ట్రం ఏర్పడ్డాక అది జరగలేదు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ గేయాన్ని అధికారిక గేయంగా ప్రకటించుకున్నాం. కవి గూడ అంజయ్య గారు, ప్రజా కవి గద్దర్ గారు, బండి యాదగిరి గారు, గోరటి వెంకన్న గారు, సుద్దాల అశోక్ తేజ

మిగితా 2వ పేజీలో

## గ్రూప్ 2 హాల్ టికెట్లు విడుదల

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో ఈ నెల 15,16 తేదీలలో జరుగనున్న గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు విడుదలయ్యాయి. ఈ పరీక్షల హాల్ టికెట్లను టిజిపిఎస్సి అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్‌కు అందుబాటులో ఉంచింది. అభ్యర్థులు తమ హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ వెల్లడించింది. రాష్ట్రంలో 33 జిల్లాల్లో 1368 కేంద్రాలలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించేందుకు టిజిపిఎస్సి ఏర్పాట్లు చేస్తోంది. ఈ పరీక్షలకు మొత్తం నాలుగు పేపర్లు రాయాల్సి ఉండగా.. ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ -2 నిర్వహించనున్నారు. అలాగే రెండో రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ -3, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 4 పరీక్షలు జరుగనున్నాయి.

ఉదయం సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి, రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1.30 గంటలలోపు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్‌లో 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గంటలకు గేట్లు మూసివేస్తారు.. ఆ తర్వాత అభ్యర్థులు పరీక్షా కంద్రాల్లో ఎట్టిపరిస్థితుల్లో అనుమతించరు. అభ్యర్థులు టిజిపిఎస్సి వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్న హాల్ టికెట్ కాపీని, అన్ని పేపర్ల ప్రశ్నాపత్రాలను నియామక ప్రక్రియ ముగిసేవరకు భద్రంగా పెట్టుకోవాలని సూచించింది. అవసరమైనప్పుడు హాల్‌టికెట్, ప్రశ్నపత్రాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపింది. తర్వాత ఎలాంటి డూప్లికెట్ హాల్‌టికెట్ జారీ చేయమని కమిషన్ స్పష్టం చేసింది. హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే సమయంలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే పనిదినాలలో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు 040 23542185 లేదా 040 23542187 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని లేదా నవశ్రీజూనవంనివేంజూం.స్త్రశీజ.ఱఅకు ఈమెయిల్ చేయాలి.

రాష్ట్రంలో గ్రూప్ -2 ఉద్యోగాలకు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. 2022 డిసెంబర్ 29న గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల కాగా, అప్పటినుంచి వేర్వేరు కారణాలతో పరీక్షలు పలుమార్లు వాయిదాపడింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించేందుకు టిజిపిఎస్సి ఏర్పాట్లు చేస్తోంది. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమైతే ఆగస్టు 7, 8 తేదీల్లో పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. అయితే, డిఎస్సి, గ్రూప్ -2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం వాయిదా వేసిన

## ఆర్బీఐ నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా నియమితులయారు. ప్రస్తుతం ఆయన కేంద్ర రెవెన్యూ శాఖ కార్యదర్శిగా పని చేస్తున్నారు. ప్రస్తుత గవర్నర్ శక్తికాంత దాస్ పదవీ కాలం డిసెంబర్ 10తో ముగియనుంది. శక్తికాంత 2018లో ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన పదవీ కాలం 2021లోనే ముగియగా మోడీ సర్కార్ మరో మూడేండ్లు పొడిగించింది. ప్రధాని మోడీకి అప్తమిత్రుడిగా గుర్తింపు పొందిన దాస్ పదవీకాలం నేటితో ముగియడంతో క్యాబినెట్ నియామకాల కమిటీ నూతన గవర్నర్‌గా మల్హోత్రాను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. 1990 బ్యాచ్ రాజస్థాన్ కేడర్‌కు చెందిన మల్హోత్రా ఆర్బీఐకి 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. డిసెంబర్ 11 నుంచి మూడేండ్ల పాటు ఆయన ఈ పదవీలో కొనసాగుతారు. ఐఐటీ కాన్పూర్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అమెరికా ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ చేశారు. మైన్స్, పన్నులు, ఆర్థిక, విద్యుత్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి రంగాల్లో మూడు దశాబ్దాలకు పైగా సర్వీసు అనుభవం కలిగి ఉన్నారు.

## తెలంగాణ అస్తిత్వం మీద ప్రభుత్వం దాడి



- అది కాంగ్రెస్ తల్లి విగ్రహమే
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా గండిమైసమ్మ సమీపంలో నిర్మించిన బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్‌తో పాటు బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, సీనియర్ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూంవంత్ రెడ్డి ఏర్పాటు చేసింది తెలంగాణ తల్లి విగ్రహం కాదని, కాంగ్రెస్ తల్లి విగ్రహమని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో కవులు, కళాకారులు, శిల్పుల నాయకత్వంలో సమిష్టిగా ఆవిర్భవించిందే తెలంగాణ తల్లి అని కేటీఆర్ పేర్కొన్నారు.

తెలంగాణ కోసం ఉక్కు సంకల్పంతో 15 ఏళ్ల క్రితం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష చేపట్టారన్నారు. ఈ దీక్ష విజయవంతమైన రోజును విజయ్ దివస్ గా జరుపుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ సాధకుడిగా కేసీఆర్ పేరు చిరస్థాయిలో నిలిచి పోతుందని%ా% తెలంగాణ ద్రోహిగా రేవంత్ రెడ్డి మిగిలిపోవడం ఖాయం అని పేర్కొన్నారు. "హంతకులే సంతాప సభలు చెప్పినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి పైన కూడా కుట్రలు చేస్తుంది. తెలంగాణ తల్లి ఔనత్యాన్ని, గౌరవాన్ని తగ్గించేలా పేదరాలి లెక్క రాష్ట్రాన్ని దివాలా తీసిన తీరుగా రూపొందించిన ఈ దివాళ కోరు పాలకులు తమ భావ దారిత్యాన్ని చూపించారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని కాళోజీ నారాయణ రావు పొగిడారు. దేవతా రూపంలో ఉన్న తల్లిని చిన్నగా చూపే ప్రయత్నం చేస్తున్నారు.

తల్లిని మార్చిన మూరు?లు ప్రపంచంలో ఎవరూ లేరు కానీ తెలంగాణ తల్లిని మార్చిన దరిద్రులు తెలంగాణలో ఉన్నారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షల సంఖ్యలో తెలంగాణ తల్లి విగ్రహాలు ఉన్నాయి. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చమని ఈ ప్రభుత్వాన్ని ఎవరు అడిగారు? ప్రభుత్వాలు మారిన ప్పుడు ప్రజల తలరాతలు మారాలి కానీ తల్లులు మారుతారా?. ప్రభుత్వాలు మారినప్పుడు భరతమాత గానీ, తెలుగు తల్లి గానీ మారిందా?. అధికారంలోకి వచ్చినాక తెలంగాణ ప్రజల బతుకులు నాశనం చేస్తున్నారు, దాంతోపాటు ఇప్పుడు తెలంగాణ బతుకమ్మను కూడా నాశనం చేసారు.

తెలంగాణ తల్లి అంటే ఒక వ్యక్తి, ఒక వ్యవస్థ, ఒక పార్టీ కోసం సంబంధించినది కాదుబీ మొత్తం తెలంగాణ సమాజాన్ని జాగ్రత్తపరిచిన గొప్ప స్ఫూర్తి. ఇప్పటికే తెలంగాణలో బతుకమ్మ చీరలను మాయం చేసిన ప్రభుత్వం, తెలంగాణ పథకాలను మాయం చేసిన ప్రభుత్వం, మొత్తం తెలంగాణనే మాయం చేయాలని కుట్ర చేస్తుంది. అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా, భారీ మెజార్టీతో అధికారంలోకి రావడం ఖాయం.

కేసీఆర్ అధికారంలోకి వచ్చిన మొదటి రోజే సచివాలయం ముందు ఉన్న రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని గాంధీభవన్ కి పంపిస్తాం. ఇదే విధంగా ఈరోజు కాంగ్రెస్ తల్లిని పెట్టి తెలంగాణ పేరుతో మోసం చేస్తున్నారో, ఆ కాంగ్రెస్ తల్లిని గాంధీభవన్ పంపిస్తాం. కాంగ్రెస్ తల్లి భస్మాసుర హస్తం చూపిస్తూ అభయహస్తం అంటూ మోసం చేస్తుంది

మిగితా 2వ పేజీలో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, అరెస్ట్

**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకుని, అరెస్టు చేశారు. అనంతరం కేటీఆర్, కవిత సహా పార్టీ ప్రజాప్రతినిధులను పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు. సోమవారం ఉదయం దీక్షా విజయ్ దివస్ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరులకు నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, అదానీ ఫొటోతో కూడిన టీషర్టులను ధరించి అసెంబ్లీకి బయల్దేరారు. దీంతో అసెంబ్లీ గేటు-2 వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. రేవంత్, అదానీతో కూడిన టీషర్టు ధరించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ

మిగితా 2వ పేజీలో

## పార్లమెంట్‌లో వాయిదాలు...





**బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో**

అదానీ ముడుపుల వ్యవహారంపై లోక్‌సభ కేవలం సెకన్లలోనే వాయిదా పడింది. అదానీ వ్యవహారంపై జేపీసీతో విచారణ జరపాలనీ, మణిపూర్ అంశం, శంభులో రైతులపై రబ్బర్ బుల్లెట్లతో దాడి వంటి అంశాలపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అందుకు ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. ప్రతిపక్షాల ఆందోళన జరుగుతుండగా, అధికార బీజేపీ ఎంపీలు సభలో గందరగోళం సృష్టించారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లోనూ వాయిదాల పర్వం కొనసాగింది.

లోక్‌సభను స్పీకర్ ఓం బిర్లా ప్రారంభిస్తూ ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆందోళనకు దిగారు. దీంతో సభ 58 సెకన్లలో మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. దీంతో సభ నాలుగు నిమిషాలే సాగి మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా పడింది. తిరిగి ప్రారంభమైన సభలో అదే గందరగోళం నెలకొంది. దీంతో సభను నిమిషంలోనే మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు. దీంతో నిమిషానికే మంగళవారానికి వాయిదా పడింది.

మరోవైపు, రాజ్యసభలో ఇదే తంతు నడిచింది. రాజ్యసభను చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ ప్రారంభించారు. తొలిత సభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. ఆ తర్వాత ప్రారంభమైన సభలో చైర్మెన్ జగదీప్ ధనఖర్, కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ మధ్య వాగ్వాదం జరిగింది. సభా సంప్రాదయాలను పక్కనబెట్టి జగదీప్ ధనఖర్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జైరాం రమేశ్ వ్యాఖ్యలపై జగదీప్ ధనఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను వాయిదా వేశారు. దీంతో కేవలం 14 నిమిషాల్లోనే మధ్యాహ్నం 2 గంటలకు, ఆ తర్వాత తొమ్మిది నిమిషాల్లోనే మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా పడింది. చివరికి మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమైన సభలో బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ నేతలు లింకు పెట్టుకున్నట్టు బీజేపీ నేతలు ఆరోపించిన నేపథ్యంలో సభలో గందరగోళం నెలకొన్నది. సభలో పరిస్థితిలో మార్పు రాకపోవడంతో ఎనిమిది నిమిషాల్లోనే మంగళవారానికి వాయిదా పడింది.

### వినూత్న నిరసన

అదానీ ముడుపుల వ్యవహారంపై ప్రధాని మోడీ సభకు వచ్చి సమాధానం చెప్పాలని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు డిమాండ్ చేశారు. వినూత్న రీతిలో మోడీ-అదానీ ఫేస్ మాస్క్ లతో ఇద్దరం ఒక్కటే (హమ్ ఏక్ హై) ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఆందోళన చేపట్టారు. సోమవారం పార్లమెంట్ మకర ద్వారం వద్ద చేపట్టిన ఈ ఆందోళనలో రాజ్యసభ, లోక్‌సభల ప్రతిపక్ష నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, డీఎంకే

మిగితా 2వ పేజీలో

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

**- ఎస్పీ అఖిల్ మహాజన్**



**బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల**

ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి,ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే నిర్వహిస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.

భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని అన్నారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామనిఅన్నారు .



## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బి.ఆర్.ఎస్ నాయకులు

**బలగం టీవీ , బోయినిపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూల మాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనల మేరకు తెలంగాణ తల్లికి పాలభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. 2009 నవంబర్ 29న కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోగ డిసెంబర్ 9 న కేంద్రంలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టడంతో ఈరోజు తెలంగాణ రాష్ట్ర విజయోత్సవంగా పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. అలాగే తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సరికాదని దానిని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు తదితరులు ఉన్నారు.

# శక్తి స్వరూపిణి తెలంగాణ తల్లి

(మొదటి పేజీ తరువాయి)

మొక్కజొన్నలు తల్లి చేతిలో కనిపించేలా చేశామని చెప్పారు. పీఠంలోని నీలి రంగు... గోదావరి, కృష్ణమ్మల గుర్తులని అన్నారు. చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

ఇక భవిష్యత్‌లో ఏ ప్రభుత్వం వచ్చినా మార్చకుండా ఉండేలా చూస్తామని శాసనమండలిలో డిప్యూటీ సీఎ భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ తల్లి స్వరూపం అనేక రూపాల్లో ఉన్నాయని అన్నారు. తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని రూపకల్పన చేసి సచివాలయం సాక్షిగా ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్నారు. తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని చారిత్రక, సంస్కృతికి అద్దం పడుతూ.. కంటే, హారంతో, కాళ్ళకు మెట్టెలతో, పచ్చని చీరతో, మన పంటలకు చిహ్నంగా రూపొందించామన్నారు. తెలంగాణ తల్లికి వాడిన వర్ణాలకు కూడా ప్రత్యేకత ఉందని భట్టి అన్నారు. తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేందుకు టీజీకి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని భట్టి తెలిపారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించామన్నారు. ప్రతి ఏడాది 9వ తేదీని తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పేరు మార్పును కూడా పరిశీలిస్తామని అన్నారు.

### 16వ తేదీకి అసెంబ్లీ సమావేశాలు వాయిదా

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు . ఈనెల 16కు వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. ఇవాళ ఉదయం సభ ప్రారంభం కాగానే తెలంగాణ తల్లిపై ప్రకటన చేశారు సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం మంత్రులు, సభ్యులు వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. సాయంత్రం సచివాలయంలో తెలంగాణ తల్లి ఏర్పాటు చేస్తున్నామని సీఎం తెలిపారు. అందరూ రావాలని అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.



## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

గారు, పైడి జయరాజ్ గారు, పాశం యాదగిరి గారు, ఎక్కా యాదగిరి గారి లాంటి ఎందరో తెలంగాణ ప్రముఖులను లేదా వారి కుటుంబాలను సన్మానించాలని నిర్ణయించాం. వారికి ఫ్యూచర్ సిటీలో 300 గజాల చొప్పున స్థలంతో పాటు కోటి రూపాయల నగదు, తామ్రపత్రం బహుమతిగా అందజేస్తాం. ప్రతి ఏటా తెలంగాణ తల్లిని ప్రతిష్టించుకున్న రోజును (డిసెంబర్ 9 న) ఒక పండుగలా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాన్ని అధికారికంగా రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో, ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహిస్తాం. భవిష్యత్తులో తెలంగాణ తల్లి నమూనాను మార్చాలన్నా, ఈ కార్యక్రమాన్ని ఎవరైనా అవమానించాలని ప్రయత్నం చేసినా చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు ఈ నిర్ణయాన్ని తీసుకున్నాం. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, దామోదర్ రాజనర్సింహ గారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, తుమ్మల నాగేశ్వరరావు గారు, జూపల్లి కృష్ణారావు గారు, కొండా సురేఖ గారు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, పొన్నం ప్రభాకర్ గారితో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, డీజీపీ జితేందర్ గారితో పాటు రాష్ట్రానికి చెందిన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అదికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తెలంగాణ అస్థిత్వం మీద ప్రభుత్వం దాడి

(మొదటి పేజీ తరువాయి)

అరచేతిలో వైకుంఠం చూపించి ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోంది ఇదే కాంగ్రెస్ తల్లి. తెలంగాణ ప్రజలు మోసపడేటట్లు చేసిన కాంగ్రెస్ తల్లిని కచ్చితంగా గాంధీభవన్ కి పంపిస్తాం. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని, కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని పంపించడం ఖాయం అన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలి. ఈరోజు ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన మేడ్చల్ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గౌడ్ గారికి మరియు పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ తల్లి విగ్రహ రాజకీయానికి నిరసనగా మంగళవారం భారత రాష్ట్ర సమితి పలు శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడుతుంది. తెలంగాణ తల్లి పేరు చెప్పి ఈరోజు కాంగ్రెస్ తల్లి పేరుతో ఈ ప్రభుత్వం చేసిన అపచారానికి నిరసనగా తెలంగాణలో ఉన్న ప్రతి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలతో పాటు పంచామృత అభిషేకాలు చేయాలి. కాంగ్రెస్ పార్టీ మూర్ఖులు చేసిన అపచారానికి, "కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ చరిత్ర తెలీదు" అని తెలంగాణ తల్లిని వేడుకుందాం, క్షమించమని అడుగుదామని" కేటీఆర్ పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

కాసేపు ఉద్రిక్తత నెలకొన్నది. ఈ నేపథ్యంలో పోలీసుల అధికారులను కేటీఆర్ నిలదీశారు. తమను ఎందుకు అడ్డుకుంటున్నారో చెప్పాలన్నారు. రేవంత్ అదానీ భాయి భాయి అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ, తెలంగాణ తల్లి మాది.. కాంగ్రెస్ తల్లి నీది, బతుకమ్మను తీసి చేయి గుర్తు పెట్టిందంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ క్రమంలో కేటీఆర్, హరీశ్ రావు, కవిత, సబితా ఇంద్రారెడ్డితోపాటు పార్టీ ప్రజాప్రతినిధులు అరెస్టు చేసి పోలీసు వ్యానుల్లో అక్కడి నుంచి తరలించారు.

## కోఠి డీఎంహెచ్ఎస్ వద్ద ఆశా వర్కర్ల ఆందోళన.. అరెస్టు

**బలగం టీవి, హైదరాబాద్**

రూ. 18 వేలు వేతనం ఇవ్వాలని కోరుతూ హైదరాబాద్ కోఠి డీఎంహెచ్ఎస్ ఆవరణలో ఆశ వర్కర్లకు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పినట్టు ఆశా వర్కర్లకు నెలకు రూ. 18 వేల వేతనం ఇవ్వాలని ప్లకార్డులు ప్రదర్శించారు. పోలీసులకు ఆశా లకు వాగ్వివాదం, తోపులాట జరిగింది. రోడ్డుపైకి చేరిన ఆశాలను పోలీసులు అరెస్ట్ చేసి డీసీఎం వ్యాన్‌లలోకి ఎక్కించారు. ఈ క్రమంలో ఇన్‌స్పెక్టర్‌పై ఓ ఆశా కార్యకర్త చేయి చేసుకున్నారు. ఇక అరెస్టు చేసే క్రమంలో ఇద్దరు మహిళలు సోమ సిల్లి పడిపోవడంతో వారిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. అలాగే ఇతర ఆశా వర్కర్లను అరెస్టు చేసి నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. అంతకుముందు ఆందోళనకు మద్దతుగా వచ్చిన బీఆర్‌టీయూ నాయకులు రాంబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. ఆందోళన కట్టడిచేయడానికి ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, సుల్తాన్ బజార్ డివిజన్ ఏసీపీ శంకర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు వచ్చారు.


## పార్లమెంట్‌లో వాయిదాలు...

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ టిఆర్ బాలు, సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్, శివసేన ఎంపీ సంజయ్ రౌత్, ఇతర పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీల ఎంపీలు మోడీ-అదానీ ఫేస్ మాస్కులు పట్టుకొని... 'అదానీ-మోడీ భాయ్ భాయ్, మోడీ ఆన్సర్ దే' నినాదాలు చేశారు. అనంతరం మోడీ, అదానీ మసుగులు (ఫేస్ మాస్కు)లు ధరించిన ఇద్దరు కాంగ్రెస్ ఎంపీలను రాహుల్ గాంధీ ఇంటర్వ్యూ చేశారు. ఇందులో మాణిక్కం ఠాగూర్ అదానీ ముసుగు వేసుకోగా, శివాజీ రావు అథల్ రావు పాటిల్ మోడీ మాస్క్ వేసుకున్నారు. వీరిద్దరిని దాదాపు 69 సెకెన్ల పాటు రాహుల్ గాంధీ ఇంటర్వ్యూ చేశారు. దీంట్లో "ఆజ్ కల్ క్యా హెూ రహా హై భాయ్? " అని అదానీ మాస్క్ ధరించిన మాణిక్కం ఠాగూర్‌ను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తారు. ఇందుకు మాణిక్కం ఠాగూర్ మోడీ ఫేస్ మాస్కుతో ఉన్న పాటిల్‌పై చేయి వేసి... "మై జో భీ బోల్తా హు, యే కర్తా హై. మై కుచ్ భీ చాహ్తా హు, చాహియే, ఎయిర్‌పోర్ట్ చాహియే (నేను ఏది చెస్తే ఆయన అది చేస్తారు. నాకు ఏది కావాలంటే అది. ఎయిర్‌పోర్ట్ లేదా పోర్ట్)" బదులిస్తా రు. మరోసారి రాహుల్ స్పందిస్తూ.. "మీరు తదుపరి ఏమి అడుగుతు న్నారు?" అని అడగగా, "సాయంత్ర ం మీటింగ్ ఉంది" అని ఠాగూర్ సమాధానం ఇస్తారు. అలాగే "మేము ఒకేలా ఉన్నాం. మేము ప్రతిదీ కలిసి చేస్తాం. మేం చాలా ఏండ్లుగా కలిసి ఉన్నాం" అంటు ఠాగూర్ అంటారు. కాగా, ఇలాంటి ఇంటర్వ్యూలు రికార్డ్ చేసి, ప్రసారం చేయడం నిబంధనలకు విరుద్ధమని లోక్‌సభ అధికారులు తెలిపారు.

# మసకబారుతున్న కాంగ్రెస్ నేత కేకే పరువు ప్రతిష్టలు..!

- ఉద్యమనేత కేకే మహేందర్ రెడ్డికి.. అధికారి పార్టీ నేత కేకే మహేందర్ రెడ్డి తేడా సుస్పష్టం
- అనుచరుల చేష్టాలతో కేకే అప్రతిష్టపాలు.. కాంగ్రెస్ పార్టీకి చెడ్డపేరు
- ప్రెస్ మీట్లలో కేకే ఒక్క అడుగు ముందుకెస్తే.. అనుచరులు నాలుగడుగులు ముందుకు
- బీఆర్ఎస్ నేతలపై వ్యక్తిగత విమర్శలు.. కుటుంబ విషయాలు సైతం బయటకు లాగి మరి దూషణలని ఆరోపణలు
- కేకే అనుచరుడు అన్నల్‌ధాసు భానుపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు
- అనుచరులను అదుపులో పెట్టుకోకపోతే కేకే కు నష్టమే.. కాంగ్రెస్ కు నష్టమే..



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతినిధ్యం వహిస్తున్న సిరిసిల్ల నియోజకవర్గం పేరు వినగానే మరో పేరు వినవచ్చేది కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి. మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం కేకే మహేందర్ రెడ్డికి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేసిందనే సానుభూతితో 2009 లో సిరిసిల్ల ప్రజలు బారిగా ఓట్లు వేశారని పలువురు చెబుతుంటారు. కేవలం 171 ఓట్ల తేడాతో కేటీఆర్ పై కేకే మహేందర్ రెడ్డి ఓడిపోవడం.. కేకే పేరు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయంశం అయ్యింది. ఒకప్పుడు కేకే మహేందర్ రెడ్డిని సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు గుండెలకత్తుకునే వారు. కానీ కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గంలో పాతుకుపోయాక.. అభివృద్ధి చేశాక.. కేటీఆర్ సిరిసిల్ల తనదైన ముద్ర వేసుకున్నాక కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డికి ఓటు బ్యాంకు తగ్గిపోయింది. ఆయన ఆరోగ్య రిత్యా సిరిసిల్ల నియోజకవర్గానికి, ప్రజలకు దూరంగా ఉండటంతో.. కొన్ని సంవత్సరాలు కేకే మహేందర్ రెడ్డి ఉనికి కరువైంది. కాంగ్రెస్ పార్టీకి సిరిసిల్ల నియోజకవర్గంలో సరియైన అభ్యర్థి లేకపోవడంతో ప్రతిసారి ఎమ్మెల్యే టికెట్ కేకే మహేందర్ రెడ్డికే ఇవ్వడం, ఇయనంటే ఇష్టం లేని కాంగ్రెస్ శ్రేణులు సహకరించకపోవడం, కేకే కూడా ఎన్నికలను సిరియస్ గా తీసుకోకపోవడం, క్యాడర్ సరిగా పని చేయకపోవడంతో వరుసగా నాలుగుసార్లు ఓడిపోతూ వస్తున్నారని విమర్శలు ఉన్నాయి. 2023 ఎన్నికల్లో సైతం రాష్ట్రం మొత్తం బీఆర్ఎస్‌కు వ్యతిరేకత పవనాలు వీచిన.. వరుసగా ఓడిపోయిన కాంగ్రెస్ నేతలందరు ఎమ్మెల్యేలుగా గెలిచిన కూడా సిరిసిల్ల లో కేకే మహేందర్ రెడ్డి గెలవలేకపోయారు. అత్యధిక ఓట్లు ఉన్న సిరిసిల్ల పట్టణంలో ఒక్క సమావేశం కానీ, ప్రచారం కానీ, కార్నర్ మీటింగ్ కానీ, రోడ్ షా కానీ నిర్వహించలేదు. పక్కనే ఉన్న వేములవాడ నియోజక వర్గంలో రాహుల్ సభ ఇతర నియోజకవర్గాల్లో అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సభలు నిర్వహించినా సిరిసిల్ల లో ఏ సభను నిర్వహించకపోవడంతో రాజకీయంగా తీవ్ర చర్చ జరిగింది. సిరిసిల్ల పట్టణంలో కాస్తా దృష్టిసారిస్తే కేకే మహేందర్ రెడ్డి రాజకీయ భౌవిష్యత్ వేరేలా ఉండేది అని కాంగ్రెస్ లోనే చర్చ జరుగుతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కేకే మహేందర్ రెడ్డిపై సొంత పార్టీలోనే వ్యతిరేఖ పెరిగింది. కాంగ్రెస్ సీనియర్లు కేకే కు వ్యతిరేఖంగా ఇప్పటికే పీసిసి కి ఫిర్యాదులు చేశారు. ప్రెస్ మీట్లు పెట్టి బహిరంగగానే విమర్శించారు.

**వివాదాల సుడిగుండంలో కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి అనుచరులతోనే ఎక్కువ డ్యామేజ్..**

సిరిసిల్ల లో కేటీఆర్ పై వరుసుగా నాలుగుసార్లు ఓడిపోయిన కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి వివాదాల సుడిగుండంలో మునిగిపోతున్నాడు. అడ్డు అదుపు లేని మాటలతో.. నోటీ దురుసుతో తన రాజకీయ భౌవిష్యత్ ను నాశనం చేసుకోవడమే కాకుండా కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తెస్తున్నరని చర్చ నడుస్తుంది. సిరిసిల్ల నేతన్నలకు బతుకమ్మ చీరల అర్డర్లు లేక మార్కెట్లో ఓ నేత కార్మికుడు పాపడాలు అమ్ముకున్న వీడియో వైరల్ ఐన విషయంపై కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి ఓ పాత్రికేయునికి ఫోన్ చేసి ఎంత మంది నిరో.....లు అమ్ముకుంటున్నారు.. ఎంత మంది మంది పాపడాలు అమ్ముకుంటున్నారు అని నోరు జారీ విమర్శల పాలయ్యారు. పెద్దూరు గల్ఫ్ బాధితులు ఓ కేసులో 20 ఏండ్లుగా దుబాయ్ జైళ్లో ఉండగా కేటీఆర్ సహకారంతో ఓ పాత్రికేయుడు విడుదలకు ప్రయత్నం చేసి.. కేటీఆర్ సహకారంతో గల్ఫ్ బాధితులు విడుదలయ్యారని వార్తా రాయగా ఓ సమావేశానికి సదరు పాత్రికేయులున్ని ఆహ్వానించి మరి దూషణల పర్వం మొదలు పెట్టాడని తెలిసింది. తన స్పీచ్‌లో పాత్రికేయున్ని ఉద్దేశించి పెద్దూర్ గల్ఫ్ బాధితులను కేటీఆర్ విడిపించుకోచ్చాడని ఓ సన్నాసి రాస్తున్నాడు.. ఈ సన్నాసికి, ఆ సన్నాసికి చెబుతున్న పద్దతులు మార్చుకొండని కేకే హెచ్చరించాడు. అనంతరం ప్రెస్ మీట్లో ఎలాగూ సిరిసిల్లలో హౌలగాళ్లు ఉన్నారు కాబట్టి కేటీఆర్ ఏదో ఒక పని మీద వచ్చి సిరిసిల్ల లో ప్రెస్ మీట్ పెట్టి వెళ్తాడు అని నోరుజారారు. ఎన్నడు కూడా కేకే మహేందర్ రెడ్డి వ్యక్తిగత జీవితాలోకి వెళ్లిన దాఖాలాలు లేవు. తాజాగా ప్రెస్ మీట్లలో కేకే మహేందర్ రెడ్డి తన స్థాయిని మరిచి చిన్న కౌన్సిలర్ స్థాయి వ్యక్తులపై విమర్శలు చేస్తూ..తన స్థాయిని తానే తగ్గించుకుంటున్నట్లు రాజకీయ విమర్శలు వస్తున్నాయి. సిరిసిల్ల బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి తాజాగా ఒకరు దొంగనోట్లోడు, ఒకడు లాడ్జీల పొంటి దొరికేటోడు.. ఒకడు ఇసుక దొంగ అంటూ వాఖ్యలు చేశాడు. దీనిని అదునుగా తీసుకోని కేకే అనుచరులు బీఆర్ఎస్ నేతల కుటుంబాల జోలికి వెళ్తున్నారు. ముస్తాబాద్ లో మాజీ ప్రజాప్రతినిధి ప్రెస్ మీట్ కేకే మహేందర్ రెడ్డిని విమర్శిస్తూ ఊరుకునేది లేదు.. పొట్టోడా.. వీపులు పగులుతాయ్, ముందు నీ ఇంట్లో సక్కగా చూసుకోరా అంటూ ఇంట్లో మహిళలను విమర్శిస్తూ కేకే అనుచరులు ప్రెస్ మీట్లు పెట్టి విమర్శల పాలయ్యారు. 18 ఏండ్ల కింద అప్పటి టీడీపీ నేతలు వ్యభి...రం చేస్తూ పట్టుబడ్డారాని ఆరోపణలు వచ్చాయి. ఆ విషయం అప్పుడు వార్తా వచ్చింది. అప్పటి పేపర్ కటింగ్ లు తాజాగా కేకే అనుచరుడు అన్నల్ దాసు భాను అనే వ్యక్తి వీడియో ఎడిటింగ్ చేశాడు. దండుపాళ్యం బ్యాచ్ అనే పేరుతో కేకే మహేందర్ రెడ్డి వీడియోను జతపరిచి.. మధ్య మధ్యలో బీఆర్ఎస్ నేతల ఫోటోలు, వార్తాలు జోడించి వ్యక్తిగత జీవితాల విషయాలను బజార్లో పెడుతూ..వాట్సప్, పేస్బుక్, ఇతర సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మరణించిన నాయకులను ఫోటోలను కూడా కించపరుస్తూ.. వ్యభి..చారంలో దొరికారు అని 18 ఏళ్ల కింది వార్తాను వైరల్ చేస్తూ.. వారి కుటుంబాలను మానసిక క్షోభకు గురిచేశారని విమర్శలు ఉన్నాయి. ఈ వీడియో కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి అఫిషియల్ వాట్సప్ చానల్లో సైతం తంగళ్లపల్లి కాంగ్రెస్ మండలధ్యక్షులు జలగం ప్రవీన్(టోని) పోస్టు చేయడం విశేషం. రాష్ట్ర స్థాయిలో ఒక గుర్తింపు ఉన్న కేకే మహేందర్ రెడ్డి అధికారిక వాట్సప్ చానల్ లో పట్టణ స్థాయి నాయకుల వ్యక్తిగత జీవితాల విషయాలు, మరణించిన వారిపై సైతం బురదజల్లే వ్యవహారాలు పోస్టు చేసి.. ఇటు కేకే మహేందర్ రెడ్డి పరువు ప్రతిష్టలకు, అటు కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా సిరిసిల్ల లో కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులు, నాయకులు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. రాజకీయంగా వంద ఆరోపణలు చేసుకోవాలి.. వందల కోట్లు దోచుకున్నారు అని విమర్శలు చెయ్యోచ్చు కానీ.. బీఆర్ఎస్ లీడర్లను టార్గెట్ చేసి వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి కుటుంబాల్లో మహిళలను తప్పు పడుతూ.. ఏదో తప్పు చేశారు అనే విధంగా.. గాలి ఆరోపణలు.. చేసే స్థాయికి కేకే అనుచరులు దిగజారారా అనే చర్చ సిరిసిల్ల లో కొనసాగుతుంది. బీఆర్ఎస్ నేతలు సీఎం రేవంత్ రెడ్డిపై ఏమైన తప్పుగా మాట్లాడినా.. విమర్శలు చేసిన చట్ట ప్రచారం కేసులు పెట్టి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికి.. వ్యక్తిగత జీవితాల దృష్టికి వెళ్లడం ఏంటి అని




కాంగ్రెస్ శ్రేణులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

సిరిసిల్ల నియోజకవర్గంలో అనారోగ్య రాజకీయ పరిస్థితులు కొనసాగుతున్నాయి. సోషల్ మీడియాలో వ్యక్తిగత జీవితాల దృష్టికి వెళ్లడంతో ఎక్కడికైతే అక్కడికి అనే ధోరణలో బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డు పైకి వస్తే.. చూసుకుందాం అనే ధోరణి లో కాంగ్రెస్ శ్రేణులు ఉన్నారు. ఇటువంటి విషయాలు చినికి చినికి గాలి వానగా మారి రాజన్న సిరిసిల్ల జిల్లా శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. కేకే మహేందర్ రెడ్డి అనుచరుడు అన్నల్ దాసు భాను వివాదాస్పద పోస్టులకు వ్యతిరేఖంగా సిరిసిల్ల బీఆర్ఎస్ పట్టణధ్యడు జిందం చక్రపాణితో పాటు సూమారు 40 మంది సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌కు తరలివెళ్లి భానుపై ఫిర్యాదు చేశారు. ఈ విషయం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దృష్టికి వెళ్లడంతో పరిస్థితులు చేయిదాటిపోకుండా సోషల్ మీడియా నుంచి వివాదస్పద పోస్టులను సిఐ కృష్ణకు చెప్పి డిలీట్ చేయించారు. రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టరీత్యచర్యలు తీసుకుంటామని, శాంతిభద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన పార్టీలకతీతంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ పెద్దల దృష్టికి పోలీసులు తీసుకెళ్లినట్లు సమాచారం. ఏది ఏమైన కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి తనకు చెడ్డ పేరు తీసుకువస్తున్న వారిని పక్కన పెడితేనే మంచిదని లేకపోతే భవిష్యత్ రాజకీయంగా తీవ్ర నష్టం వాటిల్లే అవకాశాలు ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**బలగం టీవీ , బోయినిపల్లి**
రాజన్న సిరిసిల్ల జిల్లాబోయినిపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ 79వ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ పాలకవర్గం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ యువజన నాయకులకు సన్మానం

**బలగం టీవీ , తంగళ్లపల్లి**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నూతనంగా రెండవసారి సిరిసిల్ల అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చుక్క రాజశేఖర్ కి గజమాలతో యువకులు ఘనంగా సన్మానించారు. జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన మునిగేలా రాజు, తంగళ్లపల్లి మండల యూత్ అధ్యక్షునిగా ఎన్నికైన ఎగుర్ల ప్రశాంత్ లను తంగళ్లపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు సన్మానించారు .ఈ కార్యక్రమం లో ఏ ఎం సి డైరెక్టర్ తిరుపతి రెడ్డి,లింగారి అజయ్, జంగాపెల్లి యాదగిరి,ప్రశాంత్ రెడ్డి,కర్ణకర్,బాబు,అజయ్,ప్రణీత్ , కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ అభినయ్ గౌడ్, ఎండీ హమీద్,కొంపల్లి శ్యామ్, చిలుక శ్రీనివాస్,తక్కల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసు మెయిన్ ఎగ్జామ్స్ ఫలితాలు విడుదల

**బలగం టీవీ, హైదరాబాద్**
అఖిల భారత సర్వీసుల్లో ఉద్యోగాల భర్తీకి నిర్వహించిన యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ (మెయిన్) పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29 వరకు మెయిన్ పరీక్షలు జరగ్గా.. ఈ ఫలితాలను సోమవారం సాయంత్రం విడుదల చేసింది. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో జాబితాను విడుదల చేసింది.

ఈ ఏడాది మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్ పరీక్షలు నిర్వహించిన అధికారులు.. తాజాగా ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. త్వరలో నిర్వహించే ఇంటర్వ్యూలో సత్తా చాటిన వారిని ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు.

# 'హొటల్ రూంలో కూర్చోవడం మానెయ్యండి'

బలగం టీవీ, గిబెరా



బలగం టీవీ, ముంబై

అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసిన సంగతి తెలిసిందే. మూడు రోజుల్లోనే మ్యాచ్ ముగిసింది. అయితే మిగిలిన ఈ రెండు రోజుల సమయాన్ని వృథా చేయకుండా ప్రాక్టీస్ చేయాలని టీమిండియాకు దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సూచించాడు. హొటల్ గదులకే పరిమితం కాకుండా చెమటోడ్చాలన్నాడు.

అయిదు టెస్టుల సిరీస్ అని మరిచి, మూడు టెస్టుల సిరీస్‌గా సరికొత్తగా సన్నద్ధత మొదలుపెట్టాలని గవాస్కర్ పేర్కొన్నాడు. త్వరగా ముగిసిన అడిలైడ్ టెస్టును కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించాడు. మిగిలిన రెండు రోజుల్లో రోజంతా ప్రాక్టీస్ చేయకపోయినా, కనీసం ఉదయం లేదా మధ్యాహ్నం సాధన చేయాలని అన్నాడు. తిరిగి లయ అందుకోవడానికి ప్రయత్నించాలని తెలిపాడు. సాధన నుంచి ఏ ఆటగాడు విశ్రాంతి తీసుకోవాలనేది కెప్టెన్ లేదా కోచ్ మాత్రమే నిర్ణయించాలని గవాస్కర్ అన్నాడు. ఈ విషయాన్ని ఆటగాళ్లకు వదిలేస్తే ప్రాక్టీస్ వద్దని, రూమ్‌లకే పరిమితమవుతారని తెలిపాడు. భారత్ తరఫున ఆడటం గౌరవం, అదృష్టంగా భావించాలన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలోని 57 రోజుల్లో.. అయిదు టెస్టులు, ప్రాక్టీస్ మ్యాచ్ కలిపి 27 రోజులు ఆడితే, దాదాపు నెల రోజుల టీమిండియాకు విరామమే అని అన్నాడు. ఇదే కాకుండా పెర్త్ టెస్టు ఒక్క రోజు

# రెండో టెస్టులో దక్షిణాఫ్రికా గెలుపు



## టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టం

బలగం టీవీ, గిబెరా

శ్రీలంకతో జరిగిన రెండో టెస్టులో దక్షిణాఫ్రికా 109 రన్స్ తేడాతో గెలిచింది. దీంతో సిరీస్‌ను 2–0 తేడాతో సఫారీలు కైవసం చేసుకున్నారు. సెయింట్ జార్జ్ పార్క్‌లో జరిగిన మ్యాచ్‌లో 348 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన లంక ఐదో రోజు 143 రన్స్ చేయాల్సి ఉండింది. అయితే చివరి అయిదు వికెట్లను లంక త్వరగా కోల్పోయింది. కెప్టెన్ ధనంజయ డిసిల్వా, కుశాల్ మెండిస్ కొంత సేపు ప్రతిఘటించినా.. చివరకు శ్రీలంక 238 రన్స్ వద్ద లంచ్‌కు ముందే ఆలౌటైంది. స్పిన్నర్ కేశ్ మహారాజ్.. ఈ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు తీశాడు. టెస్టుల్లో అయిదేసి వికెట్లు తీయడం అతనికి ఇది 11వసారి. సిరీస్‌ను కైవసం చేసుకున్న దక్షిణాఫ్రికా.. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో తన పొజిషన్ మెరుగుపరుచుకున్నది. 63.33 పాయింట్లతో ఐసీసీ స్టాండింగ్స్ లిస్టులో సౌతాఫ్రికా ప్రస్తుతం ఆస్ట్రేలియాను వెనక్కి నెట్టి అగ్రస్థానంలో నిలుచున్నది.

డబ్ల్యూటీసీ 2023–25 సైకిల్‌లో 10 మ్యాచ్‌లు ఆడిన సౌతాఫ్రికా 6 విజయాలు, 63.33 విన్నింగ్ పర్సంటేజీతో అగ్రస్థానంలో నిలిచింది. డబ్ల్యూటీసీ సైకిల్‌లో సౌతాఫ్రికా మరో సిరీస్ ఆడనుంది. సొంతగడ్డపై డిసెంబర్ 26 నుంచి పాకిస్థాన్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో ఒక్క మ్యాచ్ గెలిచినా సౌతాఫ్రికా డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ ఖరారవుతోంది.

సౌతాఫ్రికా తాజా విజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. 60.71 విన్నింగ్ పర్సంటేజీతో ఆస్ట్రేలియా రెండో స్థానంలో కొనసాగుతుండగా.. 57.29 విన్నింగ్ పర్సంటేజీతో టీమిండియా మూడో స్థానంలో నిలిచింది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే.. ఆస్ట్రేలియాతో జరుగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోని మిగతా మూడు మ్యాచ్‌లను గెలవాలి. అప్పుడే ఎలాంటి సమీకరణాలు లేకుండా టీమిండియాకు ఫైనల్ బెర్త్ దక్కుతుంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఒక్క మ్యాచ్ ఓడినా టీమిండియా అవకాశాలు చేజారుతాయి. ఒకవేళ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని భారత్ 3–2తో గెలిస్తే.. ఆస్ట్రేలియా వర్సెస్ శ్రీలంక టెస్ట్ సిరీస్ ఫలితంపై ఆధారపడాల్సి ఉంటుంది. భారత్ ఫైనల్ చేరాలంటే ఈ సిరీస్‌ను శ్రీలంక 2–0తో గెలవాలి. శ్రీలంకపై టెస్ట్ సిరీస్ విజయంతో సౌతాఫ్రికా ఫైనల్ బెర్త్ దాదాపు ఖాయమవ్వగా.. మరో బెర్త్ కోసం భారత్, ఆసీస్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

# 'ఆర్ఆర్ఆర్'పై డాక్యుమెంటరీ


బలగం టీవీ,హైదరాబాద్

రాజమౌళి దర్శకత్వంలో రామ్‌చరణ్ ఎన్టీఆర్ హీరోలుగా నటించిన ఆర్ఆర్ఆర్ సినిమా రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ మూవీపై ఓ డాక్యుమెంటరీ రాబోతోంది. ఈ డాక్యుమెంటరీకి ఆర్ఆర్ఆర్ బిహైండ్ అండ్ బియాండ్ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ డాక్యుమెంటరీ ఈ నెలలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

ఈ డాక్యుమెంటరీ టైటిల్‌తో పాటు రిలీజ్ డేట్‌పై మేకర్స్ సోమవారం క్లారిటీ ఇచ్చారు. తెలుగు సినిమా ఖ్యాతిని ఆస్కార్ లెవెల్‌కు తీసుకెళ్లిన ఫస్ట్ మూవీగా ఆర్ఆర్ఆర్ చరిత్రను తిరగరాసింది. నాటు నాటు పాటకుగాను బెస్ట్ ఒరిజినల్ స్కోర్ విభాగంలో ఆస్కార్‌ను అందుకున్నది. ఆస్కార్, గోల్డెన్ గ్లోబ్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులను అందుకున్నది.

## బిహైండ్ అండ్ బియాండ్

. ఆర్ఆర్ఆర్ బిహైండ్ అండ్ బియాండ్ అనే టైటిల్‌తో ఈ డాక్యుమెంటరీ తెరకెక్కుతోంది. ఈ డాక్యుమెంటరీ పోస్టర్‌ను మేకర్స్ రివీల్ చేశారు. ఈ పోస్టర్‌లో రాజమౌళి ఛైర్‌లో కూర్చొని ధీర్ఘంగా ఆలోచిస్తూ కనిపిస్తోన్నాడు. అతడి కింద వందలాది సినిమా రీల్స్ కనిపిస్తోన్నాయి. ఆర్ఆర్ఆర్ బిహైండ్ అండ్ బియాండ్ డాక్యుమెంటరీని డిసెంబర్‌లో రిలీజ్ చేయనున్నట్లు వెల్లడించారు. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ డాక్యుమెంటరీ స్ట్రీమింగ్ కాబోతుంది.ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.







# 'పుష్ప 2' టికెట్ ధరలు తగ్గింపు..!

బలగం టీవీ,హైదరాబాద్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్– సుకుమార్ కాంబోలో తెరకెక్కిన 'పుష్ప 2' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తోంది. అయితే ఈ సినిమాకు వెళ్లాలని సగటు అభిమానులు భావిస్తున్నప్పటికీ టికెట్ ధరలు చూసి కాస్త ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూవీటీమ్ టికెట్ ధరలు తగ్గించింది.

తెలుగు రాష్ట్రాల్లో సోమవారం నుంచి పుష్ప టికెట్ ధరలు తగ్గాయి. ప్రస్తుతం బుకింగ్ పోర్టల్స్‌లో టికెట్ ధర సింగిల్ స్క్రీన్ రూ.200, మల్టీప్లెక్స్‌ల్లో రూ. 395 చూపిస్తోంది. అదనంగా జీఎస్టీ, సర్వీస్ ఛార్జీలతోపాటు ఆయా లొకేషన్, థియేటర్లను బట్టి ధరల్లో మార్పులు ఉన్నాయి. అయితే డిసెంబర్ 9 నుంచి 16 వరకు సింగిల్ స్క్రీన్ రూ.105, మల్టీప్లెక్స్‌ల్లో రూ.150 పెంచుకునేలా ప్రభుత్వాలు ముందుగానే అనుమతించాయి. కానీ, ముందుగా అనుమతి ఇచ్చిన దానికంటే ప్రస్తుతం బుకింగ్ పోర్టల్స్‌లో తక్కువగా చూపించడం గమనార్హం.




# షమీ ఆల్‌రౌండ్ షో

బలగం టీవీ, బెంగుళూరు

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టోర్నీలో భాగంగా చండీఘడ్‌తో జరిగిన మ్యాచ్‌లో మొహమ్మద్ షమీ ఆల్‌రౌండ్ ప్రదర్శన ఇచ్చాడు. తొలుత బ్యాటింగ్‌లో షమీ 17 బంతుల్లో 32 రన్స్ స్కోర్ చేశాడు. ఆ తర్వాత 4 ఓవర్లలో అతను 13 డాట్ బాల్స్ వేశాడు. థ్రిల్లింగ్‌గా సాగిన మ్యాచ్‌లో బెంగాల్ 4 రన్స్ తేడాతో విజయం సాధించింది. 34 ఏళ్ల షమీ ఎస్ఎంఏటీ టీ20 టోర్నీలో 8వ మ్యాచ్ ఆడాడు. అతను ఫుల్ కోటా బౌలింగ్ చేశాడు. ఫిట్‌నెస్‌ను నిరూపించుకుంటున్న షమీ.. ప్రస్తుతం ఆ టోర్నీలో మెరుగ్గా రాణిస్తున్నాడు. సందీప్ శర్మ వేసిన ఫైనల్ ఓవర్‌లో అతను 19 రన్స్ రాబట్టాడు. నిర్ణీత ఓవర్లలో బెంగాల్ 9 వికెట్ల నష్టానికి 159 రన్స్ చేసింది. 114 పరుగులకే 8 వికెట్లు కోల్పోయిన దశలో షమీ తన బ్యాట్ నుంచి విలువైన పరుగులు అందించాడు. అతని ఇన్నింగ్స్‌లో రెండు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. 160 టార్గెట్‌తో బరిలోకి దిగిన చండీఘడ్.. 9 వికెట్లు కోల్పోయి 156 రన్స్ చేసింది.

# ఎన్టీఆర్, ఏఎన్నార్ చేయాల్సినంత గొప్ప పాత్ర దక్కింది : రాజేంద్రప్రసాద్

బలగం టీవీ,హైదరాబాద్

'ఎన్టీఆర్, ఏఎన్నార్ చేయాల్సినంత గొప్ప పాత్రలో నటించే అవకాశం 'హరికథ' సిరీస్‌తో నాకు దక్కింది. బాగా నటించి మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యంగా నటిస్తా'అని సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ 'హరికథ' పేరుతో మరో వెబ్ సిరీస్‌ను రూపొందిస్తోంది. హాట్‌స్టార్ స్పెషల్స్‌గా ఈ సిరీస్ స్ట్రీమింగ్‌కు రాబోతోంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. మ్యాగీ దర్శకత్వం వహిస్తున్నారు. దివి, పూజిత పొన్నాడ, రాజేంద్రప్రసాద్, శ్రీరామ్, మౌనికరెడ్డి, అర్జున్ అంబటి, రుచిర సాధినేని, శ్రియా కొట్టం, ఉష్శ్రీ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్‌కు రానుంది. హైదరాబాద్‌లో సోమవారం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రచయిత సురేష్ జై, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శశికిరణ్ నారాయణ, సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి తదితరులు మాట్లాడారు.



# సిరాజ్‌కు జరిమానా

బలగం టీవీ, అడిలైడ్

భారత్–ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగిన రెండో టెస్టులో మాటల యుద్ధానికి తెర తీసిన పేసర్ మహ్మద్ సిరాజ్–బ్యాటర్ హెడ్‌పై ఐసీసీ చర్యలకు దిగింది. సహచర ప్లేయర్‌తో అనుచితంగా ప్రవర్తించి.. సిరాజ్ ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించాడని, అందుకే అతడి మ్యాచ్ ఫీజులో 20 శాతం కోత విధిస్తున్నట్టు పేర్కొంది. అలాగే హెడ్‌ను మందలించినట్టు తెలిపింది. దీంతోపాటు క్రమశిక్షణ ఉల్లంఘన కింద ఇరువురి ఖాతాలో ఒక్కో డీమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ సెంచరీ సాధించిన హెడ్‌ను క్లీన్‌బౌల్డ్ చేసిన సిరాజ్ కోపంతో.. బయటికి వెళ్లిపో అనేలా సైగ చేశాడు. అటు హెడ్ కూడా ఏదో అనడం కనిపించింది.